## కమనీయం రమణీయం..
# శ్రీ రాఘవేంద్ర రథోత్సవం..!





**మంత్రాలయం టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త :**
పవిత్ర పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారం గురువారం కావడంతో, వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. భక్తులు ముందుగా గ్రామదేవత మాంచాల మన దర్శించుకుని అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకుని పునీతులయ్యారు. అలాగే శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. వేద పండితులు పంచామృత అభిషేకం తులసి అర్చన అష్టోదకం వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్ర మఠం పీఠాధిపతులు శ్రీ మూలరాములకు వివిధ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంతేకాకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నదాన కార్యక్రమం, భక్తులకు వసతి కార్యక్రమం అధికారుల చర్చించి ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం శ్రీ రాఘవేంద్ర శ్రీ ప్రహల్లాదరాయల స్వర్ణ రథోత్సవం పల్లకి ఉత్సవం కార్యక్రమాలు అశేష భక్తులను నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు భక్తులకు ఫల మంత్ర అక్షతలు ఇచ్చి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో, శ్రీ మఠం మేనేజర్ శ్రీనివాస చారి, అసిస్టెంట్ మేనేజర్ వెంకట్ జోషి, ఐపీ నరసింహామూర్తి, వ్యాసరాజా స్వామి, తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలు | నంద్యాల వార్త

28 నవంబర్ 2025 శుక్రవారం పేజీలు 4


## బైపాస్ నిర్మాణంపై..
# మంత్రి సమీక్ష

**నంద్యాల నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**
సచివాలయంలోని ఆర్ బీ శాఖ మంత్రి కార్యాలయంలో బనగానపల్లె బైపాస్ నిర్మాణంపై ఆర్ బీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి..బనగానపల్లె బైపాస్ నిర్మాణం త్వరితగతన చేపట్టి, నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి..ఇప్పటికే బైపాస్ నిర్మాణంతో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం 2 విడతలుగా దాదాపు రూ. 5 కోట్లు చెల్లింపులు పూర్తి చేసిన క్రమంలో పనులు వేగవంతం చేయాలని ఆదేశం..వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి బనగానపల్లె బైపాస్ పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు చొరవ తీసుకుని పనిచేయాలన్న మంత్రి.. నంద్యాల జిల్లా వ్యాప్తంగా ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు.. గుంతల రహితంగా రోడ్లను తీర్చిదిద్దాలని సూచించిన మంత్రి.. అదే సమయంలో ఇప్పటికే జిల్లాలో చేపట్టిన రహదారుల అభివృద్ధి పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశం.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ బీ శాఖ ఈఎన్ సీ వివేకానందరెడ్డి, కర్నూలు ఎస్ ఈ మహేశ్వరరెడ్డి, నంద్యాల ఈఈ శ్రీధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు



# తూనిక(కొలత)..లేవి..!?

- కాసుల దాహంతో వ్యాపారులు మోసం
- వేబ్రిడ్జ్ తూకాల్లో మోసాలు
- స్టాంపింగ్ తోనే సరి..?
- బంగారం తూకంలో మోసాలు..!
- గృహ నిర్మాణ సామాగ్రి కొనుగోలులో..

పెట్రోల్ బంకుల వద్ద..! తనిఖీలు నిల్..?







కాసుల దాహంతో వ్యాపారులు చేస్తున్న.. మోసం.. కళ్లు మూసుకొని నిద్ర నటిస్తున్న అధికారుల నిర్లక్ష్యం వెరసి వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా నిత్యావసరాల వస్తువుల తూకాల్లో పట్టు తప్పుతున్నా.. వ్యాపారుల మోసాలను నియంత్రించేందుకు చట్టాలున్నా.. ప్రజల్లో అవగాహన కొరవడడం అవరోధంగా మారింది. ఎవరికి వారే తమకెందుకు అనే ధోరణిలో ఉండటం వల్ల వ్యాపారులు విచ్చలవిడిగా దోచుకుంటున్నట్లు తెలుస్తోంది. తనిఖీలు చేయాల్సిన అధికారుల జాడ పత్తా లేకపోవడంతో వ్యాపారుల మోసాలకు అంతే లేకుండా పోయింది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అడుగడునా వినియోగదారులను ఏమార్చి దోచుకుంటున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కేవలం కొలతల రాళ్ళకు ముద్రలు వేసి వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినివస్తున్నాయి.

**కర్నూలు నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఉప్పు నుంచి పప్పు వరకు ఏది కొనుగోలు చేయాలన్నా తూనికలు కొలతలే ప్రామాణికం. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అడుగడునా వినియోగదారులను ఏమార్చి దోచుకోవ దానికి అక్రమ వ్యాపారులు సిద్ధంగా ఉంటారు. ఈ మోసాలకు పాల్పడే అక్రమ వ్యాపారులను నియంత్రించాల్సిన అధికారులు ఎక్కడ కానరావడం లేదు. మార్కెట్లో వివిధ రకాలుగా వినియోగదారులు మోసపోతున్నా పట్టించుకోవడం లేదు. కేవలం కొలతల రాళ్ళకు ముద్రలు వేసి వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేసి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఇదే తంతుగా అధికారులు తూతూ మంత్రంగా ముద్రలు వేస్తూ వెళ్ళిపోతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కానీ కొలతల్లో అక్రమాలకు పాల్పడే వ్యాపారుల పై తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని సమాచారం. ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప పట్టించుకున్న పాపాన పోవడం లేదని వినియోగదారులు వాపోతున్నారు. వేబ్రిడ్జి తూకాల్లో మోసాలు..! ఆరుగాలం శ్రమించే అన్న దాతలు ధాన్యం విక్రయాల్లో మోసాలకు గురవుతూనే ఉన్నారు. కొంత మంది దళారుల జోక్యంతో నష్టపోతున్నారు. వేబ్రిడ్జి తూకాల్లోనూ దగా పడుతున్నారు. టెక్కలిలో ధాన్యం విక్రయాలకు సంబంధించి మూడు వేబ్రిడ్జిల్లోనూ ధాన్యం తూనికల్లో తేడాలు రావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విక్రయాల సమయంలో తాము తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంత పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్నా అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలున్నాయి. తనిఖీలు నిల్..? జిల్లా, జిల్లా పరిధిలోని పలు మండలాల్లోని దుకాణాలు మొత్తం సుమారు లక్షల్లో ఉంటాయి. జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న తూనికలు కొలతల అధికారులు వివిధ దుకాణాల్లో తనిఖీలు చేసి అక్రమాలను అరికట్టాల్సి ఉంది. మోసాలకు పాల్పడుతున్న వారి పై కేసులు పెట్టి జరిమానా విధించి వినియోగదారులకు భరోసా కల్పించాలి. అందుకు ఈ ప్రాంతంలో భిన్నంగా ఉంది. తనిఖీలు చేసిన దాఖలాలు ఎక్కడ కనిపించడం లేదని వినియోగదారులు, రైతులు ఆరోపిస్తున్నారు.


• వివరాలు 2లో


## రైతు సంక్షేమం కోసం.. రైతన్నా మీకోసం

**: రైతులతో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**కర్నూలు, నవంబర్ 27, ప్రభాతవార్త :**
రైతులను అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని రూపొందించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరూల్ ఖమర్ తెలిపారు. కర్నూలు మండలం గార్గేయపురం గ్రామంలో "రైతన్నా మీకోసం" కార్యక్రమం జిల్లాస్థాయిలో నిర్వహించబడింది. ఆ కార్యక్రమంలో జెసి నూరుల్ ఖమర్ పాల్గొని అక్కడి రైతులతో మాటామంతి జరిపారు. రైతులకు కావలసిన ఎన్నో సలహాలు సూచనలు అందించారు. రైతులు అన్ని రకాలుగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అండ దండలు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "రైతును రాజు చేసే పంచ సూత్రాలు" అమలు ప్రాధాన్యాన్ని వివరించారు. శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, రైతుల పెట్టుబడి భారం తగ్గించడం, పంటలకు గిట్టుబాటు ధరలు, గ్రామ స్థాయి సేవల చేరువ, వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్ అవకాశాల కల్పన వంటి అంశాలను రైతులకు వివరించారు. అదే క్రమంలో రెవెన్యూ విభాగం నుంచి కానీ, వ్యవసాయ శాఖ నుంచి గాని రైతులకు అందాల్సిన సేవల గురించి ఆరా తీశారు. కార్యక్రమానికి అగ్రికల్చర్ ఎ డి ఎ సాలు రెడ్డి, కర్నూలు రూరల్ తహసిల్దార్ రమేష్, వ్యవసాయ అధికారి రుఫస్ రోనాల్డ్, సర్పంచ్ యేసేపు, వ్యవసాయ-ఉద్యాన-పశుసంవర్ధక శాఖల ఫీల్డ్ సిబ్బంది, ఆర్ బి కే సిబ్బంది, గార్గేయపురం రైతు సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.





## సాయి బాబా దేవాలయానికి వెండి విరాళం

**కర్నూలు నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి :**



దత్త జయంతి పర్వదిన కార్యక్రమం పురస్కరించుకొని కర్నూలు పట్టణంలోని శిరిడి సాయి బాబా దేవాలయాని కి వెండిని విరాళంగా అందజేశారు. బొల్లవరం గ్రామానికి చెందిన సాయి బాబా భక్తులు ఈశ్వరయ్య వారి ధర్మపత్ని పద్మావతి 1 కేజీ 250 గ్రాముల వెండిని స్వామివారికి సమర్పించారు. ఆలయ పాలక మండలి ప్రధాన కార్యదర్శి మహాబలేష్ సజ్జనార్ స్వీయకరించి స్వామి వారికీ అర్పించినట్లు తెలిపారు.

## పొరపాటు లేకుండా.. ఓటర్ల మ్యాపింగ్ : జిల్లా కలెక్టర్

: బిఎల్వోలు తప్పనిసరిగా ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించాలి
: అర్బన్‌లో 80 , రూరల్‌లో 90 మ్యాపింగ్ చేయాలి





**కర్నూలు, నవంబర్ 26, ప్రభాతవార్త :**
జిల్లాలో జరుగుతున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి శిక్షణా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో కర్నూలు (అర్బన్), పాణ్యం, ఆదోని నియోజకవర్గాల బూత్ లెవెల్ ఆఫీసర్లతో ఎస్.ఐ.ఆర్ -2026 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు, పాణ్యం, ఆదోని నియోజకవర్గాల్లో ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ నిర్దేశిత వేగంతో కొనసాగడం లేదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఓటర్ల జాబితా అత్యంత కీలకమని, అందుకోసమే ఈ మ్యాపింగ్ ప్రక్రియను శ్రద్ధగా నిర్వహించాలని సూచించారు. 2002 మరియు 2025 ఓటర్ల జాబితాలను సరిపోల్చి టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ పూర్తిచేసిన అనంతరం బిఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు నిర్ణీత ఫారంలలో సేకరించాలని తెలిపారు. మరణించిన ఓటర్లు, అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సేకరించి, నోటీసులు జారీ చేసి తొలగింపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోయే పది రోజుల్లో అర్బన్ ప్రాంతాల్లో 80 శాతం, రూరల్ ప్రాంతాల్లో 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని, ప్రక్రియను తప్పులు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను హెచ్చరించారు. శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్వో వెంకట నారాయణమ్మ, సంబంధిత నియోజకవర్గాల తహసిల్దార్లు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే.. కూటమి ప్రభుత్వధ్యేయం

**– రైతన్నలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట**

**కొత్తపల్లె, నవంబరు 27, ప్రభాతవార్తః**
రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రైతన్నలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నందికోట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. ఆయన గురువారం మండల పరిధిలోని కొక్కెరంచ గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ నారపురెడ్డి ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇంటింటికి తిరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తు కరపత్రాలను పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహిస్తుందని వ్యవసాయానికి గిట్టుబాటు ధర కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పంచ సూత్రాల విధానం అమలుచేస్తుందన్నారు. ప్రభుత్వ సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామనా న్నరు. మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలపై అందోళన చెందవద్దని త్వరలోనే కొనుగోలు కేంద్రాలపై రైతులకు శుభవార్త చెబుతామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీఓ నాగజ్యోతి, తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడివో మేరి, మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, కొత్తపల్లి టీడీపీ కన్వీనర్ లింగస్వామి గౌడ్, నాగంపల్లి సొసైటి చైర్మన్ నాగేశ్వర్‌రావు యాదవ్, టిడిపి మాజీ మండల కన్వీనర్లు చంద్రశేఖర్‌రెడ్డి, జడ్ వెంకటరెడ్డి, కో క్లస్టర్ కన్వీనర్ అమర్నాద్ యాదవ్, యూనిట్ ఇంచార్జీ వెంకటేశ్వర్లు, మండల నాయకులు నాగంపల్లి మద్దిలేటి, మల్లారెడ్డి, జిఎండి రఫీ, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## ఆదోని మున్సిపాలిటీ అభివృద్ధే..నా లక్ష్యం..!

**: ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని నవంబర్ 27 ప్రభాతవార్త :**
ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని అమరావతి నగర్ కాలనీలో 10లక్షల రూపాయల వ్యయంముతో సిసి రోడ్డు నిర్మాణానము కొరకు భూమి పూజ కార్యక్రమలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి పాల్గొని భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ నేను ఎన్నికల సందర్భంగా ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చానని అందులో బాగముగానే ఈరోజు అమరావతి నగర్ కాలనీలో గడిచిన వారంరోజులలోనే రెండవసారి భూమి పూజ కార్యక్రమం చేపట్టడడము జరిగిందని ఇంతటితో ఆగకుండా నియోజకవర్గమంతటా అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తానని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. అంతేకాకుండా త్రాగునీరు సమస్యలను కూడా త్వరలోనే అధిగమించేలా చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో అమరావతి నగర్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ, బిజెపి నాయకులు ఉపేంద్ర, నూర్జహాన్, పరుశురాం, యశోదమ్మ, మొదలైన పాల్గొన్నారు.



## వ్యవసాయంలో లాభదాయకమైన.. పంటలు సాగు చేయండి

- కాలానికి అనుగుణంగా పంటల సాగు జరగాలి..
- రైతుల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా రైతన్న మీ కోసం.. : ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి..



**కామనదొడ్డి(కోసిగి), నవంబరు 27, ప్రభాతవార్త :**
రైతులు వ్యవసాయంలో లాభదాయకమైన పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలానికి అనుగుణంగా పంటల సాగు జరగాలనిరైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతన్న మీ కోసం అమలు చేస్తోందని మంత్రాలయంటీడీపీ ఇంచార్జీ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు..రైతన్న మీకోసం వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిధిలోనికామనదొడ్డి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. మండల వ్యవసాయాధికారి వరప్రసాద్అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో రైతుల ఇళ్లకు తిరిగి రైతన్న మీ కోసం మేము వచ్చాం అంటూప్రభుత్వం జారీ చేసిన కరపత్రాలను అందించారు.. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా, రైతుల స్థితిగతులు మార్చే విధంగా కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు అనేవి రూపొందించిందన్నారు.. ముఖ్యంగాగ్రామీణ ప్రాంతాల్లో రైతులను ఆర్థికంగా బలోపేతం చేసి ఐదు ఏళ్లు పాటు రైతును రాజు చేయాలనే సంకల్పంతో క్షేత్రస్థాయిలోఈ ఐదు సూత్రాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.. ఇక రబీ, ఖరీఫ్ సీజన్‌లలో రైతులు సాగు చేసే పంటలను ముందుగానే వ్యవసాయాధికారులు నమోదు చేసి వివిధ ప్రాంతాల్లో, వివిధ మార్కెట్‌లలో పంటలు గిట్టుబాటు ధర పరిశీలన చేసిరైతులచే గిట్టుబాటు ధర ఉన్న పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకుంటారన్నారు..రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ మాట తప్పని ప్రభుత్వంగా అన్నదాత సుఖీభవ నిధులు ఐదు వేలు, పిఎం కిసాన్ నిధులు రెండు వేలు మొత్తం కలిపి రెండువిడతలుగా రూ.14 వేలను రైతుల ఖాతాలలోకి జమ చేయడం జరిగిందనన్నారు.. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ అధికారులు, రైతులు సుదీర్ఘంగా చర్చించారు.. ఈ సందర్భంగా ఆయన అధికారులతో కలసి ఇంటింటికి వెళ్లి రైతన్న మీ కోసంకరపత్రాలను పంపిణి చేసి రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాలు, రాబోయే రోజుల్లో చేయబోయే అంశాలను రైతులకువివరిస్తూ అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో కోసిగి మండల టీడీపీ అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డి, జిల్లా పార్లమెంట్ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చింతలగేని నర్సారెడ్డి, సొసైటి చైర్మన్ నాడుగేని అయ్యన్న, మాజీజెడ్‌పిటీసీలు జక్కనగేని వెంకటేశులు, తోవి రామకృష్ణ, సాతనూరు కోసిగయ్య, హోళగుంద కోసిగయ్య, సంజీవయ్యగారి ఈరన్న, జ్ఞానేష్, ఎల్ఎల్‌సీ ప్రాజెక్టు అధ్యక్షులు అనంతసేనారెడ్డి, గ్రామాల నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు..

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**: ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి**

**ఆలూరు నవంబర్ 27 ప్రభాతవార్త :**
గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి తెలిపారు. గురువారం సాయంత్రం ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల గ్రామం లో సర్పంచ్ రాజశేఖర్ అధ్యక్షతన ఇంటింటికి మీ వైకుంఠం జ్యోతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇంటింటికి వెళ్లి సమస్య లు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోకులం షెడ్ నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సభ లో ఆమె మాట్లాడుతూ గ్రామం లో నెలకొన్న త్రాగు నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అలాగే గ్రామం నుంచి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు వేసేందుకు అధికార్లను కొరతమన్నారు. గ్రామం లో అదనపు గదులు నిర్మించాలని గ్రామస్తుల విన్నతి మేరకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తమన్నారు. అలాగే కళాకారుల పింఛన్లను మంజూరు అయ్యేలా చూస్తామన్నారు. ప్రతి గ్రామం లో తిరిగి సమస్యలు తెలుసుకొని పరిష్కారం కోసం పని చేస్తామన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు మంత్రి ,నారా లోకేష్ సహకారం తో రాష్ట్రం అభివృద్ధి పథం లో నడుస్తుందన్నారు..కార్యక్రమం లో తహశీల్దార్ శోభా సువర్ణమ్మ, ఎంపిడిఓ మద్దిలేటి స్వామి, ఎస్ ఐ మన్మధ విజయ్, ఎ పిఓ శ్రీనివాసులు, ఏ ఈ లు చౌడ రెడ్డి, రామ్ లీలా, ఆర్ ఐ బసవన్న గౌడ్, సొసైటీ చైర్మెన్ లు విష్ణు వర్ధన్ రెడ్డి, కురువ ఈరన్న, కొండ రామాంజినేయులు, ప్రకాష్, టీడీపీ నాయకులు డా. వైకుంఠం సాయి దినేష్, కటారి కొండ శ్రీనివాసులు, రామాంజినేయులు, అతిథి హోటల్ షేక్షవలి ,సాహెబ్, కురవ హనుమప్ప, కొండ పురుషోత్తం, మధు, గోపాల్, సవరప్ప, మల్లికార్జున, షెక్షవలి, మాణిక్య, కాలప్ప, నాగయ్య, అంజి, వెంకటేష్, ప్రసాద్ పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో.. యువకునికి జైలు శిక్ష

**చాగలమర్రి, నవంబరు 27, ప్రభాతవార్తః**
డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టబడ్డ యువకునికి ఆళ్లగడ్డ మేజిస్ట్రేట్ కోర్టులో 14 జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ ఉన్నతాధికారుల అదేశాల మేరకు ప్రతి రోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తనిఖీల్లో భాగంగా మద్యం సేవించి వాహనం నడుపుతూ చాగలమర్రి పట్టణానికి ముల్లా అలాంసా గారి వుశేన్ అనే యువకుడు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారు. ఇతన్ని కోర్టులో హాజరుపరచగా ఆళ్లగడ్డ కోర్టులో 14 రోజులు శిక్ష విధించారని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని యువతకు ఆయన సూచించారు.



# రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి..చంద్రబాబు నాయుడు..!

**- రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి**

**బండిఆత్మకూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ హయాంలో రైతుల సంక్షేమాన్ని విమర్శించి అన్నదాతలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేశారని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అన్నదాతల సంక్షేమం కోసమే పనిచేస్తుందని లాభసాటి వ్యవసాయంలో రైతులకు మెలకువలు తెలియజేయడానికి రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఆత్మకూరు వ్యవసాయ మార్కెంటింగ్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన బండిఆత్మకూరు మండలంలో జరుగుతున్న రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం వివిధ శాఖల అధికారుల సమన్వయంతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు ఐదు సూత్రాల ప్రణాళికపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి, బైరెడ్డి మధు, జాకీర్ ఖాన్, పరమటూరు సహకార సంఘం చైర్మన్ సాయిబాబా రెడ్డి, తెదేపా నాయకులు నందయ్య,



మదనభూపల్, చలమయ్య, మాజీ సర ్పంచ్ సిద్దయ్య, ఏవో శ్యామలా, వ్యవసాయ అధికారి పవన్ కుమార్, పశువైద్యాధికారి అనుషా, అయా గ్రామాల వ్యవసాయ సహాయ సంచాలకులు, వివిధ గ్రామాల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తూనిక(కొలత)..లేవి..!?

**(మొదటి పేజీ తరువాయి ) : స్టాంపింగ్ తోనే సరి...?**

తూనికల, కొలతల అధికారులు స్టాంపింగ్ రెన్యువల్ తదితర విధులు నిర్వహిస్తూ రెవెన్యూ వసూలు చేయడానికి పరిమితమవుతున్నట్లు సమాచారం. తనిఖీలు నిర్వహించి అవకతవకలకు నియంత్రించి కేసులు నమోదు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. స్టాంపింగ్ ప్రక్రియకే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ తనిఖీలు పట్టించుకోవడం లేదని వినియోగదారులు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలక్ట్రానిక్ లేయింగ్ పరికరాలను సైతం సర్టి ఫై చేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి.

**బంగారం తూకంలో మోసాలు..!** బంగారం తూకంలో వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. వినియోగదారుల అమాయకత్వాన్ని వ్యాపారులు ఆసరా చేసుకొని తూకంలో అవకతవకలకు పాటుపడుతున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. వన్ ఎంజీ యంత్రం పై తూకం వేసేలా వినియోగదారులు చూసుకోవాలి. తూకం వద్ద ఉండి తూనికలు కొలతల శాఖ ఆమోదించిన బులియన్ టెస్ట్ మేట్స్ ను కాంటా పై పెట్టి తూకం చూపుతుందో లేదో చెక్ చేసుకొని బంగారం కొనుగోలు చేయాలి. ఏ చిన్న తేడా వచ్చినా ధరల్లో వేలల్లో నష్టపోవాల్సి ఉంటుంది.

**గృహ నిర్మాణ సామాగ్రి కొనుగోలులో...!** స్టీల్ కొనుగోలు చేసే సమయంలో కొంతమంది వ్యాపారులు టన్నుకు 20 నుంచి 30 కిలోలు తగ్గేలా కాంటాలు మార్పులు చేసుకుంటున్నట్లు తెలిసింది. ఎక్కువ సరుకు కొనుగోలు చేసినప్పుడు మరో యంత్రం పై తూకం వేయించుకొని చెక్ చేసుకోవాలి. దుకాణాల్లో ఉండే తూకం రాళ్ళను తూకం వేసుకోవాలి. కొన్ని వే బ్రిడ్జి కాంటాల్లో సైతం తూకంలో మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. కాంటాల వ్యాపారులు రైస్ మిల్లులతో కుమ్మక్కై ధాన్యం తీసుకొస్తున్న ట్రాక్టర్లలో తూకంలో హెచ్చుతగ్గులు చేస్తూ రైస్ మిల్లు వ్యాపారులకు సహకరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొందరు రైతులు ఒక వే బ్రిడ్జిలో వేసిన తూకానికి మరో వే బ్రిడ్జిలో వేసిన తూకానికి తేడా రావడంతో వ్యాపారులతో గొడవకు దిగిన సంఘటనలు కోకోల్లలు జిల్లా పరిధిలోని ప్రాంతంలో చోటుచేసుకున్నాయి.

**పెట్రోల్ బంకుల వద్ద...!** హడావిడిగా పెట్రోల్ పోయించుకునే వారు వాహనాల్లో నింపే ముందు మీటర్ సున్నా చూపుతుందో లేదో గమనించాలి. ఒకరికి పెట్రోల్ కొట్టిన తర్వాత పంపు నాజిల్కు పెట్టకుండా మరొకరికి పెట్రోల్ కొట్టడం, వేగంగా కొట్టడం ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలుస్తుంది. మీటర్లో నమోదు చేసి పంపు గన్ హ్యాండిల్ను నొక్కి కొట్టడం మొదలు పెట్టాక దానిలోని పెట్రోలు అయిపోయే వరకు హ్యాండిల్ను వదలకుండా చూడాలి. కొన్ని పెట్రోల్ బంకుల యజమానులు మీటర్లలో కొలతలను సెట్ చేసి పెట్రోల్ తక్కువ వచ్చే విధంగా మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**నందికొట్కూరు, నవంబరు 27,ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ కంప్యూటర్ కోర్సులలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.రంగముని తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఎటువంటి ఫీజు చెల్లించవలసిన అవసరంలేదని తెలిపారు. డిగ్రీ, బీటెక్,



ఇంకా ఆపై చదివి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన వచ్చుని, సెక్యూరిటీ అనాలైస్ట్(సైబర్ సెక్యూరిటి), ఆటోమోటీవ్, ఐఓటి అప్లికేషన స్పెసలిస్టు అనే రెండు కోర్సుల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ ఇస్తారని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు తీసుకొని స్కిల్ హాబ్ నందు సంప్రదించాలని తెలిపారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇవ్వడంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

## జ్ఞాన స్వరూపిణి సరస్వతి నూతన విగ్రహా ప్రతిష్ట మహోత్సవం

**ఆలూరు,నవంబరు 27,ప్రభాతవార్త:** ఆలూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థిని కె.తులసి తాను చదివిన పాఠశాలలో ఈశ్వర అనుగ్రహం మరియు తల్లిదండ్రులు కీ.శే కరిగొంద గోవిందప్ప వారి ధర్మపత్ని కీ.శే.కరిగొంద జయమ్మ జ్ఞాపకార్థంగా పాఠశాలలో సరస్వతి దేవి ఆలయం నిర్మించి



సరస్వతిదేవి నూతన విగ్రహా ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం, యజ్ఞ హోమాలు చేశారు. కె.తులసి, కె.ధనలక్ష్మి, భీమప్ప, బసప్ప, శివమ్మ, జయశ్రీ, వర్దన్, మోక్షశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంభం సుజాత, వేణుగోపాల్, మల్లికార్జున, సురేష్, శారద, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అబ్జర్వర్ యోగేష్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**పత్తికొండ,నవంబరు 27,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అబ్జర్వర్ యోగేష్ ను పత్తికొండ మాల మహానాడు సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈ సంధర్భంగా వారు మాజీ ముఖ్యమంత్రి



స్వర్గీయ దామెదరం సంజీవయ్య మనువడు రాధాకృష్ణను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని, ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఇవ్వాలని అబ్జర్వర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ మాల మహానాడు సంఘం నాయకులు హోసూరు మధు, సుమన్, కృష్ణ, మునిస్వామి, రంగడు, నెట్టెకంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నంద్యాల హాస్పటల్,నవంబరు 27,ప్రభాతవార్త:**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆర్.నాయక్ పిలుపు నిచ్చారు. గురువారం స్తానిక కార్యాలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు డిసెంబరు 12 నుండి 14 వరకు తిరుపతి నగరంలో మహాసభలు నిర్వహిస్తామని, 12వ తేదీన ర్యాలీ భహిరంగ సభ ఇందిర మైదానంలో జరుగుతందని తెలిపారు. సభలలో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై మరియు రాష్ట్ర విద్యాపరంగా అభివృద్ధి కోసం పలు తీర్మానాలు చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు కావస్తున్న నేటికి విద్యార్థుల సమస్యలు పరిష్కారించడంలో విఫలమైందని, ఫీజు రియంబర్స్ మెంట్‌తో పాటు అనేక సమస్యలు మహాసభలలో చర్చించడం జరుగుతుందని కావున విద్యార్థులు భారీగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్, సుధీర్, సాయి, విజయ్, ధను, వేణు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు రైతులు జాగ్రత్తలు పాటించాలి

**వెలుగోడు,నవంబరు 27,ప్రభాతవార్త:** మండలంలో భారీ వర్షాలు కురిసే సమయంలో చాల జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయశాఖ అధికారి స్వాతి తెలిపారు. గురువారం ఏవో రైతులతో మాట్లాడుతు నంద్యాల జిల్లాకు భారనీ వర్షాలు సూచన మేరకు ఆరబోసుకున్న ధాన్యాన్ని రైతులు టార్ఫాలిన్లతో కప్పి జాగ్రత్తలు



పాటించాలని, అలాగే కోయవలసిన పంటలపై అప్రమత్తంగా ఉండాలని ఆమె పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం

**తుగ్గలి,నవంబరు 27,ప్రభాతవార్త:** రైతన్నలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, రైతులు ఆధునిక సాంకేతిక పద్దతులను అనుసరించి అధిక దిగుబడులు సాధించాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు



తెలిపారు. గురువారం మండలంలోని బొందిమడుగుల గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని స్తానిక టిడిపి యూనిట్ ఇంచార్జ్ ప్రతాప్‌యాదవ్, మారెళ్ళ సొసైటి డైరెక్టర్ మోహన్, నీటి సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు లతో కలిసి నిర్వహించారు. ఆయన మాట్లాడుతు సి.ఎం.చంద్రబాబు నాయుడు రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్నారని, రైతులు నిత్యం వ్యవసాయశాఖ అధికారులతో సమన్వయ పరుచుకొని ఆధునిక సాంకేతిక పద్దతులతో వ్యవసాయం చేయాలన్నారు. పంచాయితీ కార్యదర్శి నాగేంద్ర, ఎంపిఈవో రంగయ్య, హార్టికల్ అసిస్టెంట్ గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ తిమ్మప్ప, ఎల్లగౌడ్, బూత్ కన్వీనర్ వీరేంద్ర, నాగేంద్ర, వెంకటరాముడు, సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## చంద్రన్న భీమా చెక్కు పంపిణి

**ఆస్పరి,నవంబరు 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని తంగరడోన గ్రామానికి చెందిన మొహిద్దీన్ భార్య షేక్ తారాభి మృతి చెందడంతో చంద్రన్న భీమా రూ.5 లక్షలు మంజూరు అయిన చెక్కును ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు, సొసైటి మాజీ డైరెక్టర్ కృష్ణయాదవ్



గురువారం అందజేశారు. వారు మాట్లాడుతు గత ఎనిమిది నెలల క్రితం విధ్యుత్ షాక్‌తో ఆమె మృతి చెందిందని, టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ వైకుంతం జ్యోతి పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి ప్రమాద భీమా కింద రూ.5 లక్షలు మంజూరు చేయించారన్నారు. బిఎస్ఎనఎల్ అడ్వైజర్ మెంబరు బత్తిన జీవన్‌కుమార్, టిడిపి కన్వీనర్ గోవిందప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ కె.రాజశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ సుదర్శన్, ఎంపిటిసి నరసప్ప, కృష్ణమూర్తియాదవ్. గ్రామ కమిటీ వెంకటేష్, రుస్తుం, బసవరాజు, వార్డు మెంబరు హానేమేష్, మాజీ విద్యాకమిటీ చైర్మన్ శివప్ప, ఓబులేషు పాల్గొన్నారు.

## వైభవంగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గృహా ప్రవేశం

**ఆలూరు,నవంబరు 27,ప్రభాతవార్త:** గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గృహా ప్రవేశం గురువారం అట్టహాసంగా జరిగింది. ఉదయం పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి. రెండు నియోజకవర్గాల నుండి ప్రజలు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతు తనపై



చూపిన ప్రేమాభిమానాలకు ఆలూరు, గుంతకల్ ప్రజలకు, తమతో పాటు ఎల్లప్పుడు అండగా నిలిచే నా సోదరులు శ్రీనివాసులు, నారాయణస్వామి ఇతర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం తాను ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని నియోజకవర్గాన్ని అబివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళుతాననిఆయన తెలిపారు. ఎమ్మెల్యే గృహా ప్రవేశం పండుగ వాతావరణంలా సాగింది.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఘన విజయం

**ఆలూరు, నవంబరు 27, ప్రభాతవార్త:**

ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు విజయవంతంగా ముగిసాయి. క్రీడాకారుల పోటీతత్వం ప్రేక్షకులవిశేష స్పందనతో గ్రామం క్రీడా క్షేత్రంలా మారింది. పోటీల ముగింపు కార్యక్రమంలో మాట్లాడిన ఎంపిటిసీ సునందపటేల్ యాదవ్ ఈ క్రీడా మహోత్స వాన్ని విజయవంతం చేయడంలో సహాకరించిన ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి దంపతులు, పోలీసుశాఖ అధికారులు, గ్రామ పెద్దలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి బహుమతి బెంగుళూరు జట్టు రూ.30 వేలు, రెండవ బహుమతి అనంతపురం జట్టు,రూ.20 వేలు మూడవ బహుమతి తిరుపతి జట్టు రూ.10 వేలు అందజేశారు. పోటీల విజయానికి ప్రధాన బలంగా నిలిచిన ఆర్గనైజర్లు రాజశేఖర్, ప్రసాద్, అలాగే పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించిన అంపైర్ దస్తగిరి టీమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ స్థాయిలో రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించడం స్తానిక క్రీడాస్ఫూర్థికి నిదర్శనమని ఆయన తెలిపారు.

## నేడు ద్విచక్ర వాహనాల వేలం పాటలు

**కోడుమూరు,నవంబర్ 27, ప్రభాతవార్త :**

కోడుమూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలల్లో వివిధ నేరాల కింద పట్టుబడ్డ ద్విచక్రవాహనాల వేలం పాటలను ఈ నెల 28వ తేదిన నిర్వహిస్తున్నట్లు సి.ఐ ఎం.మంజుల నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటల్లో పాల్గొనదలచిన వారు ముందుగా వెయ్యి రూపాయలతో దరవాత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వేలం పాటల్లో దక్కించుకున్న వారికి వెంటనే వారికి వాహనాలను ఇవ్వడం జరుగుతుందని, అంతే గాక ప్రభుత్వం సూచించిన మేరకు నిర్వహించే వేలం పాటల ధరలకు దక్కించుకోని వారికి వారి దరావత్తు సొమ్మును తిరిగి ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఎక్సైజ్ పరిధిలోని ఆయా గ్రామాలల్లో అక్రమంగా మద్యం,నాటు సారాను తరలిస్తూ తమ శాఖకు పట్టుబడ్డ వాహనాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము వేలం పాటలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పాటల అనంతరం ఇంకా మిగిలి ఉండే వాహనాలను తుప్పు వాహనాల కింద తాము గుజిరికి తరలిస్తామన్నారు. ఆసక్తి గల వారు వాలం పాటలల్లో పొల్గొనాలని సూచించారు.

## కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**పత్తికొండ,నవంబరు 27,ప్రభాతవార్త:** పట్టణంలోని ఎస్సీ కాలనీ, నాయిబ్రాహ్మణ కాలినీ నందు ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన మరియు సర్వే నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వెంకటేశ్వర్లు, సాయిబాబా,ప్రకాష్ మాట్లాడుతు ఈ నెల 30వ తేదీ వరకు ప్రతి ఇంటిని



ఆశా వర్కరర్లు సంధర్శించి వారి వివరాలను సేకరించడం జరుగుతుందని, అనుమానిత కేసులను రిజిష్టర్ చేసుకొని డాక్టర్ చేత పరీక్షించి నిర్ధారితమైన కేసులను కర్నూలుకు పంపడం జరుగుతందని వారు తెలిపారు. పుష్పలత, చాముండేశ్వరీ, ఆశాలు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా భాధ్యతలు స్వీకరించిన బెవిని ఈరన్న

**ఆలూరు,నవంబరు 27,ప్రభాతవార్త:**

ఆలూరు మండల సింగిల్ విండో చైర్మన్‌గా బెవిని ఈరన్న, డైరెక్టర్లు సునంద, షేక్షావలి బుధవారం అధికారికంగా పదవి భాధ్యతలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఐర్మన్ మాట్లాడుతు ఈ కీలకమైన భాధ్యతలను నాకు అప్పగించిన టిడిపి



నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంతం జ్యోతి,శివ ప్రసాద్‌లకు, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నాకు వచ్చిన ఈ పదవిని పూర్తిగా రైతుల అభ్యున్నతికి అంకితం చేస్తానన్నారు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా సమర్థవంతమైన సేవలను అంధించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివప్ప, మున్న, అంజి, మోకా మల్లయ్య, పటేల్ యాదవ్, బేలగంటి హానుమప్ప, న్యాయవాది ప్రవీణ్‌కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ విద్యుత్‌శాఖ డీఈఈగా శ్రీనివాసులు

**ఆళ్లగడ్డ, నవంబరు 27, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ సబ్ డివిజన్‌పరిధిలో రైతులకు విద్యుత్ వినియోగదారులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ డీఈఈ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన డీఈఈగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సబ్ డివిజన్‌లోని 6 మండలాల పరిధిలో విద్యుత్‌శాఖ సంబంధించి ఏ సమస్యఉన్నా పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అంతకుముందు విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది నూతన డీఈఈకి స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు.



## కల్లుదేవకుంటలో పట్టపగలే దొంగతనం

**- రూ.50 వేలు నగదు, మూడు తులాల బంగారం, 50 తులాల వెండి అపహారణ**

**మంత్రాలయం, నవంబరు27, ప్రభాతవార్త;** మండల పరిధిలోని కల్లుదేవకుంటలో పట్టపగలే దొంగతనం జరిగిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కల్లుదేవకుంట గ్రామానికి చెందిన రామాంజనేయులు, భార్య లక్ష్మి పొలం పనుల నిమిత్తం వెళ్లారు. పిల్లలు పాఠశాలకు వెళ్లారు. ఎవరూ లేని సమయం చూసి పట్ట పగలే దొంగలు ఇంట్లో దూరి బీరువాను పగలగొట్టి రూ.50 వేలు నగదు, 3 తులాల



బంగారం, 50 తులాల వెండిని అపహరించినట్లు తెలిపారు. పాఠశాల నుంచి వచ్చిన పిల్లలు చూశారు. ఇంట్లో దొంగతనం జరిగిందని తెలిపారు. అక్కడ వచ్చి చూస్తే ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో దూరి బీరువాలను పగలగొట్టి అన్ని తీసుకుని వస్త్రాలను పారేసి వెళ్లినట్లు గుర్తించారు. ఇంటికి వచ్చిన రామాంజనేయులు తన భార్య లక్ష్మితో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కె.వి.ఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ బెల్ట్ టెస్ట్

**కర్నూల్ హాస్పిటల్, నవంబర్ 27, ప్రభాతవార్త :**

యూనివర్సల్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు కె.వి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్టు నిర్వహించారు. ఇందులో 22 మంది విద్యార్థినీలు బ్లూ బెల్ట్ సాధించారు. ఈ కార్యక్రమానికి కాలేజీ వైస్ ప్రిన్సిపాల్. జీ. వి. డాక్టర్ రంగారెడ్డి



మాట్లాడుతూ మహిళలకు ఈ రోజుల్లో కరాటే ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం మెరుగుపడుతుందని చదువుతోపాటు మీకు నచ్చిన క్రీడల్లో రాణించాలని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్. ఆర్థి చక్ర ఐ. క్యు.ఏసి. కోఆర్డినేటర్ మేడం. శ్రీమతి పావని పిడి ఇంచార్జ్ మేడం శ్రీమతి పీ .మోనిక పిడి మేడం ఎగ్జామినర్ గా పి. గీత పాల్గొన్నారు అని మాస్టర్ పీ శ్రీనివాసులు తెలిపారు.

## సీఎం చంద్రబాబుతో రైతుల అభివృద్ధి సాధ్యం..!

**: వైకుంఠం జ్యోతి ఆలూరు ను అభివృద్ధి బాటలో నడిపిస్తుంది**

**: సొసైటీ బ్యాంకు చైర్మన్ కొండ రామాంజనేయులు**

**చిప్పగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రైతుల అభివృద్ధి సాధ్యమని, చిప్పగిరి సొసైటీ బ్యాంకు చైర్మన్ కొండ రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం చిప్పగిరి లో విలేకరుల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలూరు టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆలూరులో నూతన ఉత్సాహం ఉరుకులు పడుతుందన్నారు. ఆలూరులో 2029లో తెలుగుదేశం జెండా రెపరెపలాడటం ఖాయం అని జోస్యం చెప్పారు. క్రీస్తు శేషులు దివంగత నేత వైకుంఠం శ్రీరాములు తెలుగుదేశం పార్టీలో ఆలూరు నియోజకవర్గం లో ఎదురులేని తిరుగులేని నాయకునిగా పార్టీని అభివృద్ధి చేశాడన్నారు. అలాంటి కుటుంబం నుండి వైకుంఠం జ్యోతి ఆలూరు టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టినప్పుడు నుండి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా అడుగులు వేస్తుందన్నారు. తనను సొసైటీ బ్యాంకు చైర్మన్గా ఎంపిక చేసిన వైకుంఠం కుటుంబంకు ఎల్లవేళలా రుణపడి ఉంటాను అన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండలంలోని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వలన ఎన్నో లాభాలు

**: ఎరువులు, పురుగు, తెగుళ్ల మందుల వాడకం తగ్గించాలి**

**ఆత్మకూరు,నవంబర్27,ప్రభాతవార్త:**

ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఎన్నో లాబాలు ఉన్నాయని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ కే.వెంకటరమణమ్మ, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ.మల్లేశ్వర రెడ్డి, సహయ వ్యవసాయ సంచాలకులు హేమలతలు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముష్టపల్లి, సిద్దపల్లి,



కరివేన గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎరువులు, పురుగు, తెగుళ్ల మందుల వాడకం తగ్గించాలని వాటికి బదులుగా పశువుల ఎరువు, పిఎండిఎస్ పద్దతి వాడి అదనంగా జీవన ఎరువులు వాడడం వలన ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్‌ల వినియోగించే పద్దతుల గురించి తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించాలని, మద్దతు ధర గల పంటలు, అంతర పంటలు, పంట మార్పిడి పాటించాలని వీలైనంత వరకు భూమిని 365రోజులు పంటలతో కప్పి ఉంచి నేలలోని సూక్ష్మ జీవులను పెంపొదించాలని తెలిపారు. ఈ పద్దతిలో పెట్టుబడి తక్కువగా ఉండడం, మార్కెట్లో డిమాండ్ ఉండడం వలన లాభసాటిగా ఉటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది, గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నిర్వహిస్తున్న బీఈడీ కళాశాలల అనుమతులు రద్దుచేయాలి..!

**- డివైఎఫ్ఐ**

**కర్నూలు విద్య, నవంబరు 27, ప్రభాతవార్త:** జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న కళాశాలల గుర్తింపును రద్దుచేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది, గురువారం డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష





కార్యదర్శులు రాఘవేంద్ర, అబ్దుల్లా, ఉపాధ్యక్షులు వుశేన్ బాషలు మాట్లాడుతూ బీఈడీ చదువును దూర విద్య చదువులాగ కర్నూలులో ఉన్న బీఈడీ కళాశాలలు చేస్తున్నాయన్నారు. కళాశాలల్లో ఎటువంటి తరగతులు నిర్వహించకుండా నేరుగా సెమిస్టర్ ఎగ్జామ్స్ రాయిస్తున్నారన్నారు. ఒకే బిల్డింగ్‌లో రెండు మూడు కళాశాలల పేర్లు పెట్టి నిర్వహిస్తున్నారని అక్కడ ఫ్యాకల్టి గానీ, ఇతర ఇనా ఫ్రస్టక్చర్ గానీ ఏమిలేకపోయినా యూనివర్శిటి అధికారులు ఏరకంగా అనుమతిలిచ్చారని ప్రశ్నించారు. ఒక్కొక్కసీటును లక్ష రూపాయల నుండి లక్షాయాభైవేల రూపాయలకు అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. డబ్బే ధ్యేయంగా నడిపిస్తున్న బీఈడీ కళాశాలలపై యూనివర్శిటి అధికారులు దృష్టిసారించి వాటిపై చర్యలు తీసుకోవాలని మొద్దు నిద్ర వయిస్తున్న రాయలసీమ యూనివర్శిటిపై ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**తుగ్గలి,నవంబరు 27,ప్రభాతవార్త:**

నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య అన్నారు. గురువారం మండల పరిదిలోని పెండేకల్ ఆర్ఎస్ గ్రామంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సూరారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి కార్యదర్శి గిడ్డయ్య,



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబిరసూల్ పాల్గొని మాట్లాడుతు రైతులకు కందులు గిట్టుబాటు ధర ప్రభుత్వం రూ.6 వేలు ప్రకటించిందని, కానీ అవి పెట్టుబడికి కూడా సరిపోవని కావున ప్రభుత్వం వెంటనే రూ.10 వేలు చొప్పున ప్రకటించాలని, లేని యోఎడల ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పోరాడుతామని వారు హెచ్చరించారు. తుగ్గలి మండలాన్ని కరువు మండలములగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు రోలపాడు వెంకటేష్, సుల్తాన్, హానుమేష్, నాగరాజు, రంగన్న, ఉమాపతి, కాశీ, వినోద్, పీరా, సుంకన్న, నాగేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఆపాలి..!

**వెల్దుర్తి, నవంబర్ 27, ప్రభాతవార్త :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను ఆపాలని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ తెలిపారు. పబ్లిక్, ప్రవేట్, పార్ట్నర్షిప్పేరుతో ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ఎన్డీఏ కూటమి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం వెల్దుర్తి మండల తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి పెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర సభ్యులు నాగ సురేంద్ర యాదవ్ లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పులివెందుల,మార్కాపురం ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ఎన్డీఏ ప్రభుత్వం (పిపిపి) పేరుతో ప్రైవేటికరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చి పెద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజి పద్దు కింద, కేంద్ర ప్రాయోజిత పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు సాధించకుండా, రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని నెపంతో పిపిపి విధానంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని మాయ మాటలు చెబుతూ, వైద్య విద్యను కార్పొరేట్ కబంద హస్తాలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీని ద్వారా ప్రజా ఆరోగ్యం కూడా అస్తవ్యస్తంగా మారుతుందని వారు విచారణ వ్యక్తం చేశారు. పిపిపి విధానంతో 10 మెడికల్ కళాశాలలను పూర్తి చేస్తే వైద్య విద్య బడుగు బలహీన పేద వర్గాలకు చెందిన విద్యార్థులకు అందని ద్రాక్షాల మారుతుందని, అంగట్లో సరుకు లాగా వైద్య విద్య మారే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి జీవో నెంబర్ 590 ను రద్దు చేసి, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనను ఉపసంహరించుకోని, పూర్తిస్థాయిలో ప్రభుత్వ విధానంలో మెడికల్



కళాశాలల నిర్మాణాలను పూర్తి చేసి, కొన సాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల అద్వర్యం లో ఆందోళనలను తీవ్రస్థాయిలోకి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు బాలక్రిష్ణ నాయక్. సూరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తొలగించిన అంగన్‌వాడీ వర్కర్, ఆయాను విధుల్లోకి తీసుకోవాలి

**ఆదోనిటౌన్, నవంబరు27, ప్రభాతవార్త;** 
అక్రమంగా తొలగించిన అంగన్‌వాడీ వర్కర్, ఆయాను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న, రామాంజనేయులు, లక్ష్మన్న, వెంకటేష్, ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు వరలోక్ష్మి, సరోజ అన్నారు. గురువారం ఆదోని ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్లు స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల క్రితం వాతావరణ కాలుష్యం వల్ల అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు వాంతులు, విరేచనాలై ఆసుపత్రి పాలయ్యారన్నారు. ఇందుకు అంగన్‌వాడీ వర్కర్, ఆయాను బాధ్యులను చేస్తూ విధుల నుంచి తొలగించడం చాలా దారుణమన్నారు. రాజకీయ ఒత్తిడితో పై అధికారులు వర్కర్లు, ఆయాలను తొలగించి వారి కుటుంబాలు రోడ్డున పడేలా చేయడం దుర్మార్గమైన చర్య అని వాపోయారు. గతంలో అధికారుల ద్వారానే సెలక్షన్ కమిటీ విధుల్లోకి ఎంపికైన వారిపై రాజకీయాలు చేయడం తగదన్నారు. ఇందుకు బాధ్యులైన సీడీపీఓ, సీనియర్ అసిస్టెంట్‌పైన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. తొలగించబడిన అంగన్‌ఆడీ వర్కర్, ఆయాను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన దళిత సంఘాలు

**వెల్దుర్తి, నవంబర్ 26, ప్రభాతవార్త**



వెల్దుర్తి పట్టణంలో 76వ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పాతబస్టాండ్‌లో ఉన్న డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు బుధవారం వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వారు రాజ్యాంగనిర్మాత అంబేద్కర్‌ను వారు స్మరించు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికోసం రాజ్యాంగం రచించిన మహానేత అంబేద్కర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాయకంట 'గిడ్డయ్య, ఎం.బజారు, మాజీ జడ్పీటిసి ఐజయ్య, జగ్గుల బజారు, సూర్యచంద్ర, ఆటోదేవరాజు పాల్గొన్నారు.

**– ఏపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళులు...**

ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగునవీన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం దేశానికి వెన్నముక లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా,మండల నాయకులు టైలర్‌రాముడు, యల్లక్రిష్ణ, తిరుపాలు, హనుమంతు, మద్దిలేటి, మధు పాల్గొన్నారు.

**– సిపిఐ ఆధ్వర్యంలో..:**–వెల్దుర్తి మండల సిపిఐ కార్యదర్శి క్రిష్ణ ఆధ్వర్యంలో డాక్టర్. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా వెల్దుర్తి పట్టణానికి చెందిన మాజీ సైనికుడు ఆంజనేయ, సిపిఐ నాయకులు రాజు, మోహన్, మనోహర్, జి.బాలరాజు, ఎం.ఎల్లప్ప, జి.వీరేష.జి.హరితో కలిసి భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్‌కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## నూతన గృహాల కోసం 30 లోగ దరఖాస్తు చేసుకోండి



**ఆదోని, నవంబర్ 27, ప్రభాతవార్త :** గృహాలు లేని వాళ్ళు గృహాల కోసం దరఖాస్తు కొరకు నవంబర్ 30వ తేదీ చివరి రోజు అని అందుకోసం పక్క గృహాలు కోసం 30వ తేదీ కల్లా దరఖాస్తు చేసుకోండి అని ఎంపీడీవో నాగరాజు స్వామి తెలిపారు గురువారం ప్రభాతవార్త ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని వాళ్లు సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 2029 సంవత్సరం వరకు ఇదే లిస్టు మంజూరు చేయబడుతుందన్నారు ఇప్పుడు దరఖాస్తు చేసుకొని పక్షంలో 30 రోజుల గడువు తర్వాత దరఖాస్తు తీసుకోవడం పడుతుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఒక లక్ష ఆయన వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని సొంత ఇల్లు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఆదోని నియోజకవర్గంలో దరఖాస్తులు మొత్తం దాదాపు 528 వచ్చినట్లు సమాచారం. ఇందులో ఎలిజిబుల్ 305 ఇన్ ఎలిజిబుల్ వచ్చినట్లు సమాచారం. అర్హులైన ప్రతి ఒక్కరు ఒక గృహాల కోసం దరఖాస్తు చేసుకోండని ఎంపీడీవో తెలియజేశారు.

## గెలల యాజమాన్యం పద్ధతులు పాటించాలి



**ప్యాపిలి, వవంబర్ 27, ప్రభాతవార్త :** అరటి సాగులో గెలల యాజమాన్యం పద్ధతులు పాటించాలని జిల్లా ఉద్యానవన అధికారి యు.నాగరాజు కోరారు. మండలంలోని గుడిపాడు, పిఆర్ పల్లి గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం అరటిపంటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ధరలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అరటి రెండవ పంటనాణ్యతపై మరియు సిగటోక యాజమాన్య పద్ధతుల పై శ్రద్ధ వహించాలని సూచించారు. ఎక్కువ నీటి అద్దడి లేకుండా కావలసినంత నీటిని మాత్రమే డ్రిప్పు ద్వారా అరటి చెట్లకు అందజేయవలసిందిగా తెలిపారు. అరటిగెల నాణ్యత పెరగడంకోసం ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ (గెలల యాజమాన్యం) ని చేయవలసిందిగా సూచించారు.గెలల యాజమాన్యం: బెల్ ఇంజక్షన్, కాయ ముచ్చిక వద్ద ఉండే ఆడపూల అవశేషాలు తీసివేయాలని,రక్షక పత్రాలను గెల నుండి తొలగించాలని సూచించారు. మగపూల గుత్తిని తీసివేసి తొండం పైభాగాన్ని కొటాకుతో కప్పాలని,గెలలకు ఎండిన అరటి ఆకులను చుట్టాలని తెలిపారు. గెలలకు సంచులు తొడగడం,వెదరు గడలతో ఊతమివ్వాలని కోరారు. గెలలపై పిచికారి చేయడం, గెలలలోని ఒకటి లేదా రెండు చివరి హస్తాలను తీసివేయాలని వివరించారు. ఉద్యానశాఖ అధికారిణి కళ్యాణి, రైతులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు..

## ఆపద సమయాల్లో విద్యార్థినీలకు రక్షణగా శక్తి యాప్





**గడివేముల, నవంబరు27, ప్రభాతవార్త;** మహిళలకు, యువతులకు, విద్యార్థినీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ఆపద సమయాల్లో రక్షణగా ఉంటుందని హెడ్ కానిస్టేబుల్ డి.ఎన్.ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ అన్నారు. ఏఎస్పీ ఎం.జావలి ఆల్‌ఫోన్స్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని గడిగరేవుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు శక్తి యాప్ గురించి వివరించారు. 799348511, సైబర్ క్రైమ్ 1930, చైల్డ్ వెల్ఫేర్ 1098, ఉమెన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112 తదితర నంబర్ల ఉపయోగాల గురించి వివరించారు. అత్యవసర సమయాల్లో విద్యార్థులు పై నంబర్ల సాయం పొందవచ్చన్నారు. బాల్యవివాహాలు, చైన్‌స్నాచింగ్ వాటి గురించి సెల్ ఫోన్లలో శక్తి యాప్ ఉండాలని సూచించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు, చైన్‌స్నాచింగ్ జరిగితే మొబైల్ ద్వారానే ఫిర్యాదు చేయవచ్చన్నారు. విద్యార్థినీలు ఇంటికెళ్లిన తర్వాత శక్తి యాప్‌ను మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణతో.. వైసీపీకి పెరిగిన ప్రజాదరణ



**కోడుమూరు,నవంబర్ 27, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానలపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ఎండగట్టుతున్న ప్రజా ఉద్యమానికి ప్రజాదరణ పెరిగిందని కోడుమూరు వైసీపీ నాయకులు యాపదిన్నె మద్దిలేటి స్పష్టం చేశారు. కోడుమూరు నియోజకవర్గంలోని ఆయా గ్రామాలల్లో విస్తృతంగా నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం అయ్యిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలోనే అంతటా మార్పు మొదలైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సామాన్యులకు కూడా వైద్య విద్యను అందుబాటుల్లోకి ఉండే విధంగా రాష్ట్రంలో 17 కళాశాలలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. వీటిలో రాష్ట్రంలో 5 వైద్య విద్య కళాశాలలను పూర్తి చేసిందని, మిగతా వాటిని పూర్తి చేయల్లేక వైద్య విద్యను ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నిందని ఆరోపించారు. ఈ వైపల్యాలు రానున్న స్థానిక పోరులో ప్రజలు ఇచ్చే తీర్పుకు సిద్దంగా ఉండాలన్నారు. అధికారం కోసం ప్రజల్లోకి వచ్చేందుకు శుష్క వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజల్లే కూల్చి వేసే రోజులు దగ్గరున్నాయన్నారు.

## కుష్టు వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



**గోనెగండ్ల, నవంబరు 27, ప్రభాతవార్త :** కుష్టు వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రకుష్టు వ్యాధి నిర్మూళ బృందం సభ్యులు శాంతరామ్,రీతీతేశ్వరీ ,మనిషా,రాష్ట్ర కుష్టు వ్యాధి నిర్మూలన జాయింట్ డైరెక్టర్ దేవసాగర్,డాక్టర్ సత్యవతి అన్నారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కుష్టు వ్యాధి నిర్మూలన బృందం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.మండలంలో కుష్టువ్యాధి సర్వే పనులు ఏలా జరుగుతున్నాయని తెలుసుకున్నారు.నవంబరు 11నుంచి 30వ తేది వరకు ఈ ఇంటింట సర్వే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తిని వారు పరిశీలించారు. వారు మాట్లాడుతూ చర్మం పై స్పర్శలేక పోవడం రాగి రంగు గల మచ్చలు,చర్మము పొడిగా ఉండటం, కనురెప్పల పై ఉన్న వెంట్రుకలు రాలిపోవడం,కన్నులు మూత పడక పోవడం,చర్మం మందం కావడం,అరచేతులు,కాళ్లు బొబ్బలు రావడం,చేతి వేళ్ళు, కాలివేళ్లు వంకర పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరిక్షలు చేయించుకోవాలన్నారు. ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. పలు ఆరోగ్య సూత్రలు వివరించారు. వైద్యురాలు రాధమ్మ, ఎంపీహెచ్ఓ హనుమంతు,రమేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్‌గా కొండా రామాంజనేయులు బాధ్యతలు



**చిప్పగిరి, నవంబర్, 27, ప్రభాతవార్త :** చిప్పగిరి సహకార పరపతి సంఘం (బెల్డోన సొసైటీ) చైర్మన్గా కొండ రామాంజనేయులు గురువారం కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. సొసైటీ సీఈఓ హరికృష్ణ, చైర్మన్ కొండ రామాంజనేయులు చేత, డైరెక్టర్లు, దస్తగిరి, కృష్ణవేణి, లతో ప్రమాణం చేయించి రికార్డు పూర్వకంగా సంతకాలు చేయించారు. ఈరోజు నుండి కొండ రామాంజనేయులు సొసైటీ చైర్మన్ గాను, డైరెక్టర్లుగా దస్తగిరి, కృష్ణవేణి సభ్యులుగా కొనసాగుతారని ప్రభుత్వ ఆదేశాలు మేరకు వీరిని ఎన్నిక చేసినట్లు తెలిపారు. అనంతరం సొసైటీలో చైర్మన్ కొండ రామాంజనేయులు చేత ప్రత్యేక పూజలను చేయించారు. సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వాల్మీకులకు సమన్యాయం జరిగిందని పేర్కొన్నారు. సర్పంచులు దాసరి గోవిందరాజులు, కొండా పురుషోత్తం, టిడిపి సీనియర్ నాయకులు వైకుంఠం వెంకటేష్, పోతురాజుల రాముడు, నంచర్ల తిమ్మప్ప, దేవరగట్టు ఆలయ కమిటీ డైరెక్టర్ దేవక్క గారి జయన్న, కరెంటుసత్యన్న, గద్దల ఎర్రన్న, వీరాంజి, రవితేజ, బర్మే లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు ఆరుసార్ల గోపాల్, కొట్టం నారాయణస్వామి, రామదాసు, జనార్ధన స్వామి, కొండ చిన్న, కొట్టం రామచంద్ర, తిమ్మప్ప, తోపాటు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆంగ్లభాషపై పట్టు సాధించాలి..!



**కర్నూలు విద్య, నవంబరు 27, ప్రభాతవార్త:** పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు తప్పకుండా ఆంగ్ల భాషపై పట్టు సాధించాల్సిన అసవరం ఎంతైనా ఉందని క్లస్టర్ యూనివర్సిటి కెవిఆర్ డిగ్రీ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగారెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ఆంగ్ల విభాగాధిపతి డా.ఎస్ ఎం బాష అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.రంగారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్లం తెలిసిన వారు ఉన్నందున విద్యార్థులు ఈభాషను ఎక్కువగా నేర్చుకోవాలన్నారు. గుంటూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంగ్లశాఖ విభాగాధిపతి డా.పద్మజ రిసోర్స్ పర్సన్‌గా అన్‌లైన్‌లో మాట్లాడుతూ ఆంగ్లంలో మాట్లాడేవారందరికి ఎక్కడైనా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటి ఓఎస్డీ డా.ఎస్ ఎం బాష మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎక్కువ ఆంగ్లం మాట్లాడేవారికి అవకాశాలు ఉంటాయని విద్యార్థులు ఇప్పటి నుండే ఆంగ్లం క్రమంగా నేర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆంగ్లశాఖ అధ్యాపకులు సునీత, లలిత, సోనీ, జ్యోతి, ఈశ్వర్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకును ఐటి విద్యార్థుల క్షేత్ర సందర్శణ

**రుద్రవరం, నవంబరు 27, ప్రభాతవార్త:**





మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 9, 11 తరగతుల ఒకేషనల్‌ల్లో భాగంగా ఐటి ఉపాధ్యాయుడు హరి ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్ గురువారం నిర్వహించారు. విద్యార్థులకు ప్రయోగిక అవగాహన పెంపొందించేందుకు ముత్తులూరు యూనియన్ బ్యాంకును ఫిల్డ్ విజిట్ చేయడం జరిగిందన్నారు. ఈసందర్శనలో విద్యార్థులు బ్యాంకింగ్ అపరేషన్స్ అన్‌లైన్ ట్రాక్షన్స్, సిపిఎస్ సిస్టం పనితీరు, బ్యాంకింగ్ సెక్యూరిటి ఫీచర్లు, ఖాతా ప్రారంభ క్రియ, యూపిఐ డిజిటల్ బ్యాంకింగ్ ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర్‌రావు అన్నారు. యూనియన్ బ్యాంకు స్టాఫ్ మేనేజరు విద్యార్థులకు ముఖ్యమైన బ్యాకింగ్ విధానాలు సేవింగ్స్ ప్రాముఖ్యత భవిష్యత్తు కేరిర్ అంశాలపై విలువైన సూచనలు అందించారు. ఈఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులు బ్యాకింగ్ రంగంలో వున్న ఉద్యోగ అవకాశాలు, టెక్నాలజి వినియోగం ఫైనాన్సియల్ లిటరసి వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన పొందారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మేనేజర్, సిబ్బంది, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ రజని, ఐటి ఫ్యాకల్టి కో ఆర్డినేటర్లు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపామన్నారు.

## విశ్వహిందూ పరిషత్ సేవా విభాగం అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**కర్నూలు విద్య, నవంబరు 27, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ సేవా విభాగం ఆధ్వర్యంలో శ్రీరాఘవేంద్రస్వామి ప్రఖండ ఆధ్వర్యంలో అమీలియో హాస్పిటల్ వారి సౌజన్యంతో గురువారం జిల్లా కోర్టు ఎదురుగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో విశ్వహిందూ పరిషత్ పెద్దలు నందిరెడ్డి సాయిరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు, గురుమూర్తి సేవా ప్రముఖ్, జిల్లా అధ్యక్షులు టీసీ మద్దిలేటి, ఉపాధ్యక్షులు గోవిందరాజులు, ఈపూరి నాగరాజులు, శివపురం మణికంఠ, పరుశురాముడు, యశ్వంత్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దల్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఉచిత మెగా వైద్యశిబిరంలో దాదాపు 200 మంది ప్రజలు పాల్గొని వారికి గల ఆరోగ్యసమస్యలకు సంబంధించి ఉచితంగా టెస్టులు మరియు మందులు పొందారు. యునైటెడ్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి, కోశాధికారి మరియు అమీలియా ఆసుపత్రి స్టాఫ్ సహాయ సహకారాలతో ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది.

## పంట పొలంలో పంట కొయ్యలు కాల్చవద్దు



**బండిఆత్మకూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** రైతులు పంట కోత అనంతరం పంట పొలాల్లోని కొయ్యలను కాల్చవద్దని వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంట కొయ్యలను, వ్యర్థాలను తగలబెట్టి భూసారానికి, పర్యావరణానికి హాని తలబెట్టవద్దన్నారు. దీని కారణంగా పోషకాలు నసిస్తాయని భూమిలోని సేంద్రియ కర్బనం తగ్గిపోతుందని, నేల యొక్క స్వాభావిక లక్షణాలు మారిపోతాయన్నారు. అంతే కాకకుండా నేలలో తేమను నిలుపుకునే శక్తి తగ్గి ఆమ్లగుణం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా పర్యావరణ కాలుష్యంతో పాటు ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. అంతేకాకుండా ఈనెల 30 నుండి డిసెంబరు 1 వరకు తుఫాన్ ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు చిన్నారుల రక్షణకోసం.. పోలీసు స్టేషన్ తలుపులు తెరచి ఉంటాయి..!





**కోవెలకుంట్ల, నవంబరు 27, ప్రభాతవార్త :** సమాజములో మహిళలుచిన్నారుల పట్ల జరుగుతున్న అన్యాయానలు ఎదుర్కొవడానికి పోలీసులు నిరంతరము పని చేస్తున్నారని వారి రక్షణ కోసం స్టేషన్ తులుపులు ఎప్పుడు తెరచి ఉంటాయని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. జిల్లా యస్‌పి , అళ్లగడ్డ డియస్‌పి అదేశాల మేరకు కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ పరిదిలోని సౌదరదిన్నె గ్రామంలో యస్ఐ మల్లికార్జునరెడ్డి పల్లె నిద్ర కార్యక్రమము చేపట్టారు. గ్రామస్తులతో అయన సమావేశము నిర్వహించారు, సమాజములో నానాటికి మహిళలు ,.చిన్నారులపై అగాయిత్యాలు పెరుగుతున్న నేపద్యములో వారి రక్షణ కోసం పోలీసులు నిరంతరము పని చేస్తున్నారని చెప్పారు.మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాల బారీన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అలాగే అసాంఘిక కార్యాకలాపాలపైన జూదము, మట్కా, క్రికెట్ బెటింగ్ లాంటి వాటికి దూరంగా ఉండాలని చెప్పారు. అలాగే మద్యం బహిరంగ ప్రదేశాల్లో తాగరాదని హెచ్చరించారు.

## దిగ్విజయంగా ముగిసిన షష్టి ఉత్సవాలు

**మద్దికెర, నవంబరు27, ప్రభాతవార్త;**

మండలకేంద్రమైన మద్దికెరలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి ఉత్సవాలు గురువారంనాడు దిగ్విజయంగా ముగిశాయని ఆలయ నిర్వాహకుడు విజయప్రసాద్‌యాదవ్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, స్పోర్ట్స్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు.దర్శనానికి వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర బృందాలు తనిఖీలు





**ఆత్మకూరు,నవంబర్27,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వతేది నుంచి 30వతేది వరకు జరుగుతున్న కుష్టువ్యాధి గ్రస్తుల కార్యక్రమాని ఆకస్మిక తనీఖీలు చేసేందుకు బుధవారం మండల పరిధిలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర కేంద్ర ఆరోగ్య శాఖ బృందాలు పర్యవేక్షణ చేశారు. ముందుగా వెంకటాపురం గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం సందర్శించి సర్వే జరిగిన విధానం అనుమానిత కుష్టివ్యాది గ్రస్తుల రికార్డులు పరిశీలించి ఆరోగ్యకార్యకర్త పద్మావతి సేవలు అభినందనీయం అంటూ హర్షం వ్యక్తం చేశారు. అనుమానిత కేసులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యాధికారి చేత వ్యాది నిర్ధారించి మందులు పంపిణి చేయాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సభ్యులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించే విదంగా వైద్య సిబ్బంది ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు డాక్టర్ శాంతరామ్, మాన్సి, తివారి, రాష్ట్ర బృంద సభ్యులు దేవసాగర్, సత్యవతి, ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంతరావు నాయక్, తేజస్వని, బైర్లూటి వైద్యాధికారులు డాక్టర్ పవన్‌కుమార్, బేతం హర్ష, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



**హాలహర్వి, నవంబరు27, ప్రభాతవార్త;** ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ సుగుణ అన్నారు. గురువారం మండలంలోని బాపురం, గూళ్యం గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, కుష్టి రోగుల గుర్తింపు సర్వే నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఆరోగ్యం పట్ల వైద్యా ధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ప్రజలు అనారోగ్యంతో ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందాలని కోరారు. గర్భిణులు, బాలింతలు ప్రతినెల టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. అలాగే కుష్టి రోగులను గుర్తించి వారి వివరాలను సేకరించాలని తెలిపారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

**– ఏఐసీసీ అబ్జర్వర్ యోగేష్**





**దేవనకొండ, నవంబరు27, ప్రభాతవార్త;** ఆలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఏఐసీసీ అబ్జర్వర్ యోగేష్, పీసీసీ అబ్జర్వర్ సాకే శంకర్ కోరారు. గురువారం దేవనకొండ క్రాస్ రోడ్డులోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌నాయుడు ఆధ్వర్యంలో సంఘటన్ శ్రీజన్ అభియాన్‌పై ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ త్వరలో జిల్లాలో కార్పొరేషన్, మున్సిపాలిటీ, స్థానిక గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో జిల్లా డీసీసీ అధ్యక్ష పదవికి అభ్యర్థిని ఎన్నుకొని పార్టీ బలోపేతం చేయడానికి సన్నాహాలు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గాల్లో సమావేశాలునిర్వహించి కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు సేకరించి నియోజకవర్గ బాధ్యులను కూడా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేంద్రనాయుడు, జిల్లాలోని వివిధ నియోజకవర్గ ఇన్‌చార్జిలు కాశీవలి, దామోదరం, సాంబశివుడు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా అంకుర అపెక్స్ హాస్పిటల్



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 27, ప్రభాతవార్త :** కర్నూలులో నూతనంగా ప్రారంభమైన అంకుర అపెక్స్ హాస్పిటల్ చైర్మన్ డా. జీ.వి. రమణ నాయక్, డా. మల్లేశ్వరిలను ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బాలు నాయక్ శాలువాతో సన్మానించారు. డా. రమణ నాయక్ గత 15 ఏళ్లుగా బడుగు బలహీన వర్గాలకు తక్కువ ఖర్చుతో సేవలు అందిస్తున్నారని బాలు నాయక్ అభినందించారు. కొత్త ఆసుపత్రి కర్నూలు పేదలకు పెద్ద తోడ్పాటు అవుతుందని అన్నారు. కార్య శీను నాయక్, ఉరుకుందయ్య, రాజు, కాంత రాము నాయక్, చందు లక్ష్మణ్ నాయక్, ప్రతాప్ నాయక్ పాల్గొన్నారు.

## రికార్డుల నిర్వహణ పట్ల అలసత్వం వద్దు

**– జాయింట్ డైరెక్టర్ పి శ్రీనివాసులు**






**బండిఆత్మకూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** డైరక్టరేట్ అఫ్ ఎకనామిక్స్ మరియు స్టాటిటిక్స్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసులు గురువారం తహశీల్దార్ కార్యాలయాని ని అకస్మికంగా తనిఖీచేశారు. ఎకనామిక్స్ అండ్ స్టాటటిక్స్ రికార్డులను పరిశీలించారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రధానమంత్రి ఫసల్ యోజన భీమా పథకం, ఏఎస్ఎం రిజిష్టర్, పంట దిగుబడి వివరాల రిజిష్టర్, ఖరీఫ్ మరియు రబీ సీజన్‌ల అబ్ స్ట్రాక్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మండల పరిధిలోని ఓంకార క్షేత్రం దర్శించుకొని శ్రీగంగాఉమా సమేత సిద్దేశ్వరస్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయచైర్మన్ చెన్నారెడ్డి, ఆలయ అధికారి నాగప్రసాద్ తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఆయన వెంట చీఫ్ ప్లానింగ్ అఫీసర్ ఓబులేసు, తహశీల్దార్ పద్మావతి, ఏఎస్ఓ అరుణాదేవి, సిపివోలు, ఆర్డీఓ కార్యాలయ స్టాటికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్రహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలి



**కర్నూలు విద్య, నవంబరు 27, ప్రభాతవార్త:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్రహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య మాజీ అధ్యక్షులు ఎన్ వెంకటరామరాజు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టసభల్లో బ్రహ్మణులకు ప్రస్తుతం ప్రాతినిధ్యం లేదని మా సమస్యలు తెలపడానికి అవకాశం లేకుండాపోయిందని రామరాజు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్నిరాజకీయ పార్టీలు సీట్లు కేటాయించి బ్రహ్మణ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వెంటకరామరాజు కోరారు.

## సబ్ జైల్ సూపరిండెంట్ బదిలి



**నందికొట్కూరు, నవంబరు 27, ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌జైల్(ఉపకారాగారం)సూపరిండెంట్ రఘురామిరెడ్డి పదోన్నతిపై అనంతపురం జిల్లాకు బదిలి అయ్యారు. గురువారం సిబ్బంది సబ్‌జైల్ నందు ఆయనకు దుశ్శాలువ పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతు ప్రతి ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని, నేను అయిదునెలల క్రితం ఇక్కడకి వచ్చానని నాభాధ్యత ను సిబ్బందితో కలిసి సంతృప్తిగా పని చేశానని సహకరించిన వారందరికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల డాక్టర్.ప్రవీణ్, సీనియర్ న్యాయవాది కొంగర వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పింఛన్ల కోసం ఎదురుచూపులు..!

- కొత్త పింఛన్లు మంజూరయ్యేనా..?
- 17 నెలలైనా తెరుచుకోని వెబ్‌సైట్
- ఆందోళనలో వృద్ధులు, కళాకారులు

**ప్రభుత్వాలు ఇచ్చే కాస్తో కూస్తో పింఛన్ డబ్బులే వారికి జీవనాధారం. అలాంటి పింఛన్లు కూడా రాకపోవడంతో వారి జీవనం దుర్భరమైంది. కన్న వారు పట్టించుకోక, అయినవారి ఆదరణ లేక వయస్సు మీదపడి పనిచేసే సత్తా లేక ఏదో సర్కారు ఇచ్చే పింఛన్ డబ్బులతో జీవనం సాగిద్దామనుకున్న వృద్ధులు, కళాకారులు, కార్మికులకు నిరాశే ఎదురైంది. కొత్త పింఛన్ల ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెళితే....**

**హాలహర్వి, నవంబరు27, ప్రభాతవార్త;**

ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి, ఆస్పరి, దేవనకొండ, హొళగుంద, చిప్పగిరి, ఆలూరు మండలాల్లో వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, కార్మికులు, వితంతువులు దాదాపు 3 వేల మంది పింఛన్ మంజూరు కోసం ఎదురు చూస్తున్నారు. తమకు పింఛన్లు మంజూరు చేయాలని ప్రతిరోజూ ఆయా గ్రామాల్లో సచివాలయాల చుట్టూ, మండల పరిషత్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమకు పింఛన్లు మంజూరు చేయాలని అధికారులను వేడుకుంటున్నారు. అయితే కొత్త పింఛన్ల మంజూరు కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ సైట్ ఓపెన్ చేయలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో చేసేదేమిలేక తమకు పింఛన్లు ఎప్పుడు వస్తాయో ప్రభుత్వం కొత్త పింఛన్ల ప్రకటన ఎప్పుడు చేస్తుందోనని వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, కార్మికులు ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తపింఛన్లను మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలుగా కొత్త పింఛన్ల ఊసే ఎత్తడం లేదు.

**- 2023 నవంబర్ నుంచి వెబ్‌సైట్ మూత**

2023 అక్టోబర్ వరకు వచ్చిన పింఛన్‌ల దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారికి అప్పటి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసింది. 2023 నవంబర్ నుంచి వెబ్‌సైట్‌ను పూర్తిగా మూసివేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సుమారు రెండు సంవత్సరాలవుతున్నా వెబ్‌సైట్‌ను తిరిగి ప్రారంభించే చర్యలు తీసుకోవడంలేదని, అర్హులైన వృద్ధులు,



వికలాంగులు, కళాకారులు వాపోతున్నారు. పలు సమావేశాల్లో, సభల్లో కొత్త పింఛన్‌లు ఎప్పుడు ఇస్తారని అడిగితే సరైన సమాధానం నాయకుల నుంచి రావడం లేదు.

**- డబ్బులు లేక మందులు కొనలేక...**

వృద్ధులు, నిరుపేద కళాకారులు, కార్మికులు అనారోగ్యానికి గురై కన్నబిడ్డల ఆదరణకు నోచుకోని వారు డబ్బులు లేక మందులు కొనలేక భారంగా బతుకు వెల్లదీస్తున్నారు. పింఛన్ వస్తే ఆరోగ్యానికి మందులు కొనేవారమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కన్నబిడ్డల వద్ద చేయి చాచి అడగలేక రోజు గడిస్తే చాలనే భావనలో చాలామంది ఉన్నారు.

**ఉత్తర్వులు రాగానే దరఖాస్తులు చేసుకోవచ్చు**
**- వరలక్ష్మి, ఎంపీడీఓ, హాలహర్వి**

చాలా రోజుల నుంచి వెబ్‌సైట్ ఓపెన్ చేయలేదు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే అర్హులైన వారు పింఛన్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. స్థానికంగా పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుంది.

# పారదర్శకమైన సమగ్ర ఓటర్ల జాబితా.. రూపకల్పనకు చర్యలు

**నంద్యాల, నవంబరు 27, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లాలో స్పష్టమైన సగ్రమైన ఓటర్ల జాబితా రూపొందించడానికి సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు రాజకుమారి రాష్ట్ర ప్రదాన ఎన్నికల అదికారి వివేక్ యాదవ్ అన్నారు. విజయవాడలోని చీప్ ఎలక్టోరల్ అఫీసర్ కార్యాలయం నుంచి గురువారము నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఎలక్టోరల్ రోల్స్ ఓటర్ మ్యాపింగ్ మరియు స్పెషల్ ఇంటెన్సివ్‌రివిజన్ 2026 సంబందిత సన్నాహక పనులపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిగింది. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలన నుండి జిల్లా కలెక్టరుతో పాటు డిఅర్ఓ, అర్డిఓలో, తహశీలుదారులు ఎన్నికల విబాగాల అదికారులు పాల్గొన్నారు. అనంతరము కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాకు సంబందించిన ఏ దరఖాస్తులు పెండింగులో లేవని తెలిపారు. బూత్ స్థాయి అదికారులు రేషనలైజేషన్ ప్రతి పాదనలను ఇప్పటికే పంపించినట్లు వాటికి సంబందించిన బియల్ఓ వివరాలన్నీ సమర్పించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతము జిల్లాలో ఎటువంటి బియల్ఓ ఖాళీలు లేవని ఎన్నికల ఖర్చుల నివేదికను కూడా సీఈఓ కార్యాలయానికి



పంపినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు నియోజక వర్గాలల్లో ఎన్నికల చర్యలు తీసుకుంటున్నామని కలెక్టరు వెల్లడించారు. రేషనలైజేషన్‌అనంతరము ఏర్పాటైన కొత్త పోలింగు స్టేషన్‌లకు కూడా పబ్లిస్‌చేసినట్లు తెలిపారు. తద్వారా ఖచ్చితమైన ఓటర్ల జాబితా పారదర్శకతను మరింత బలోపేతము చేసేందుకు జిల్లా పరంగా అన్ని చక్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు వివరించారు. వీడియో కాన్ఫరెన్సులో రాష్ట్రప్రదాన ఎన్నికల అదికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలోస్వచ్ఛమైన తప్పులులేని ఓటరు జాబితా రూపొందించడానికి కలెక్టర్లు ప్రత్యేక శ్రర్ద చూపాలనిసూచించారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదరన్శకాలను ఖచ్చితముగా అమలుచేయాలని ముఖ్యంగా సిమిలర్ పోటోలు మరో ప్రాంతానికి మారిన వారి పేర్లు మరణించిన వారి పేర్లు ఒకే ఇంటి నెంబర్లపై అదిక సంఖ్యలో ఓట్లు ఒకే వ్యక్తిపేరుతో అదిక ఓట్లు వంటి లోపాలను పూర్తిగా తొలగించాల్సిందిగా అదేశించారు.

# విద్యుత్ షార్టుసర్క్యూట్ వల్ల గుడిసే దగ్ధం

**: ఆదుకున్న మాజీ యంయల్ఎ శిల్పా**

**నంద్యాల, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి**

రెక్కాడితే గాని డొక్కాడని ఓ పేద కుటుంబానికి చెందిన పూరి గుడిసె విద్యుత్ షార్టుసర్క్యూట్ కాలి బూడిద అయింది. దీనిలో మానవత్వముతో మాజీ యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి ఆమెకు నగదను ఇచ్చి ఆదుకున్నారు ఆదివారము పట్టణంలోని పెద్దక్క అనే కూలికి చెందిన పూరి గుడిసె ఆదివారం రాత్రి విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో కాలి బూడిద అయింది, ఇందులో ఉన్న నిత్యావసర సరుకుల మొత్తం కాలీ పోవడములో అమె నిరాశ్రయురాలు అయింది. విషయం తెలుసుకున్న మాజీ యంయల్ఎ శిల్పారవి అక్కడికి చేరుకుని అమె పరిస్థితెలుసుకుని పరామర్శించి అమెకు నగదును అందించారు అనంతరము ప్రభుత్వం వెంటనే అదుకోవాలని డిమాండు చేశారు.

# నేడు పగిడ్యాలకు ఎంఎల్ఏ గిత్త జయసూర్య రాక

**పగిడ్యాల, నవంబరు 27**

**ప్రభాతవార్త :**

పగిడ్యాలకు ఎంఎల్ఏ గిత్త జయసూర్య శుక్రవారం " రైతన్న మీకోసం " కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అదేవిధంగా ఎంఎల్ఏ ప్రత్యేకంగా శుక్రవారం నిర్వహించే ప్రజల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు గురువారంసాయంత్రం శివరాముడు తెలిపారు. ఈ సందర్బంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఉదయం 10గంటలకు " రైతన్న మీకోసం " కార్యక్రమలో పాల్గొంటారు. అంనతరం మండల అభివృద్ధి కార్యాక్రమంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ప్రజల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు సమస్యలుంటే వినతిపత్రాలు సమర్పించవచ్చని నేరుగా ఎంఎల్ఏ దృష్టికితేవచ్చనీ తహశీల్దార్ తెలిపారు. ఎంఎల్ఏ హాజరవుతున్న కార్యక్రమానికి అధికారులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ తహశీల్లార్ శివరాముడు కోరారు.

# ఓటర్ లిస్టును పది రోజులలోపు మ్యాపింగ్ చేయాలి



**గోనెగండ్ల, నవంబరు, 27, ప్రభాతవార్త**

వచ్చే పది రోజులలోపు బీఎల్‌వోలు ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ లిస్టులను మ్యాపింగ్ చేయాలని తహశీల్ధార్ రాజేశ్వరి కోరారు. గురువారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని తహశీల్ధార్ కార్యాలయం దగ్గర బీఎల్‌వో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా తహశీల్ధార్ రాజేశ్వరి మాట్లాడుతూ మండలంలో 68 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అందులో 68 బీఎల్‌వోలు ఉన్నారన్నారు. మండలంలో ఇప్పటి వరకు 58,653 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. వీరి ఓటలిస్టును తప్పని సరిగా బీఎల్‌వోలు పది రోజులలోపు మ్యాపింగ్ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల బీఎల్‌వో పాల్గొన్నారు.

# గూడూరులో ముగిసిన సంతకాల సేకరణ



**గూడూరు, నవంబర్ 27, ప్రభాతవార్త ః**

వైద్య విద్యను ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు నిర్వహించిన కోటి సంతకాల సేకరణను ఆ పార్టీ నాయకులు ముగించారు. ఈ మేరకు కోడుమూరు వైసీపీ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్‌రెడ్డికి గురువారం కోటి సంతకాల ప్రతులను గూడూరు వైసీపీ నాయకులు అందజేశారు. గూడూరు మండలంలో దాదాపు 3000 మంది వైసీపీ ఉద్యమానికి నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు వైసీపీ నాయకులు పిఎన్ అస్లాం, లక్ష్మన్న, మదార్‌షా, హబీబ్ భాష, పత్తిరంగడు, కొండిగేరి గిడ్డయ్య, రవి ప్రతాప్, టక్కు మధు, పాముల శివ, ముజీబ్, సింగని గేరి గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం

కర్నూలు నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి : జిల్లా కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం 30 .11 .2025 వ తేదీ ఆదివారం రోజున కర్నూలు నగరంలోని బి. క్యాంపు నందు గల బీసీ భవనంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేయడమైనదని. ఈ సమావేశంలో కర్నూలు జిల్లాకు నూతన జిల్లా కమిటీ మరియు కర్నూలు నగరమునకు నూతన నగర కమిటీ ఎన్నిక కార్యక్రమం జరుగుతుందని . కావున కర్నూలు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి, కర్నూలు నగరం నుండి శాలివాహన సోదర సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నూతన జిల్లా కమిటీని మరియు నూతన నగర కమిటీని ఎన్నుకోవలసిందిగా ఆ సంఘం అధ్యక్షుడు సోమేశు తెలిపారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**

**హొళగుంద, నవంబరు27, ప్రభాతవార్త;**

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. గురువారం మండలకేంద్రమైన హొళగుందలో సింగిల్‌విండో సొసైటీ చైర్మన్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. టీడీపీ ఇన్‌చార్జికి సొసైటీ చైర్మన్ హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ దుర్గప్ప, ప్రసాద్, మండల కన్వీనర్ డా.తిప్పయ్య, సీబీఎన్ మోయిన్‌లు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రైతన్నలను ఆదుకునేందుకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పథకాల్లో ఎలాంటి అవినీతి లేకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారన్నారు. అందులో భాగంగా రైతుల శ్రేయస్సు కోసం సింగిల్‌విండో సహకార బ్యాంకుల ద్వారా రుణాలు అందించేలా సొసైటీ చైర్మన్‌లు చర్యలు తీసుకోవాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సొసైటీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డికి సూచించారు. రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సొసైటీ



చైర్మన్ హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవిని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ శివప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# డిశంబరు 5 జరుగనున్న మెగా పిటియం : జిల్లా కలెక్టరు

**నంద్యాల, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి**

డిశంబరు 5వ తేదిన జిల్లాలోని అన్ని ప్రభుత్వం పాఠశాలులు కళాశాలల్లో మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయులు అత్మీయ సమావేశము (మెగాపిటియం) ను నిర్వహించనున్నామని దానికి అందరేఊ అహ్వానితులేనిన జిల్లా కలెక్టరు రాజకుమారి చెప్పారు. గురువారం కలెక్టరు చాంబరులో ఎంఈఓ ప్రదానోపాదయులతో మెగా పిటియం ఏర్పాట్లపై జూమ్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ డిశంబరు 5వ తేదిన ఉదయం 9.00 గంటల నుండి మద్యాహ్నంమ 12.45 గంటల వరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల అత్మీయ సమావేషము కొనసాగుతుందని ఇందులో విద్యార్థుల అకడమిక్ ప్రదరక్శన చదువుల్లో ఎలా ఉన్నారు ఇతర కార్యక్రమాల్లో ఉలా పాల్గొంటున్నారు. అబివృద్ధి ఎలా ఉంది అనే విషయాలపై ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో మాట్లాడుతురన్నారు. సమావేషము అనంతరము హెచ్‌పిసి పోగ్రాంను విద్యార్థులకు అంద చేస్తారని తద్వారా పిల్ల స్థితిని తల్లిదండ్రులు స్పష్టంగతా తెలుసుకునే అవకాశముంటుందని వివరించారు. మద్యాహ్నము 12.45గంటల నుంచి తల్లిదండ్రులకు కూడా డొక్కా సీతమ్మమద్యహ్న భోజన పథకము ద్వారా భోజనము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులహాజరు పరీక్ష



పలితాలు దినచర్య పురోగతి తదితర వివరాలను సమయానుకులంగా తెలుసుకోవడానిక ప్రభుత్వం అందించిన లీప్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని అమె సూచించారు.

# గడువు పెంచాలని.. కేంద్రానికి లేఖ

**నంద్యాల, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలోని వక్ఫ్ అస్తుల వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో నమోదు కోసం గడువు పెంచాలని కోరుతూ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు పార్లమెంటరీ వ్యవహారాలు, ముస్లీంమైనార్టి వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్‌రిజిజుకు లేఖ వ్రాశారని రాష్ట్ర ముస్లీంమైనార్టి శాఖ మంత్రి యంయన్‌డిఫరూక్ చెప్పారు. వక్ఫ్ అస్థి వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో అఫ్‌లోడ్‌చేయడానికి గడువు డిశంబరు 5వ తేదితో ముగియనుందన్నారు. రాష్ట్రంలో దాదాపు 4748 రిజిస్టర్డ్ 10000 దాకా



అన్‌రిజిస్టర్డ్ వక్ఫ్ అస్తులు ఉన్నాయని ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 3100 అస్తులకు వివరాలను విజయవంతముగా అప్‌లోడ్ చెసినప్పటికి సాంకేతిక సమస్యలు స్టేక్ హెల్డర్లసమస్యల కారణంగా పురోగతికి క్షేత్రస్థాయిలో ఇబ్బందులు కలగడము జరుగుతుందని లేఖలో సియం వివరించారు. అస్తుల నమోదు ప్రక్రియవేగం పుంజుకున్నప్పటికి డిశంబరు 5వ తేది నాటికి అన్ని రిజిస్టర్డు రిజిస్టర్ అప్‌లోడ్ పూర్తి చేయడము కోసం గడువు సరిపోదని వెల్లండించారు. ఈ గడువు ను దాటితే ఇది వక్ఫ్ అస్తుల చట్టపరమైన అంశాలపై ్రపబావము చూపుతుందనే అందోళన వాటాదారుల్లో ఉందని చెప్పారు. వక్ఫ్ అస్తుల రక్షణకు 100శాతము చర్యల కోసం ఖచ్చితమైన డిజిటలైజేషన్‌ప్రక్రియచేయడానాకి ప్రస్తుత గడువును 12 నెలలు పొడించాలని సియం కేంకద్రమంత్రికి లేఖలో పేర్కొన్నారు. వక్ఫ్ అస్తుల రక్షణనుదృష్టిలో పెట్టుకుని మరో ఏడాది పాటుగడువు పెంపు కోసవం లేఖ రాసిన సియం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతులు చెబుతున్నట్లు అయన చెప్పారు.

# ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించండి

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి**

**హొళగుంద, నవంబరు27, ప్రభాతవార్త;**

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండలకేంద్రమైన హొళగుందలోని సచివాలయాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు ఎలాంటి సేవలు అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా కృషి



చేయాలన్నారు. మీ ద్వారా పరిష్కారం కాని సమస్యలను తనదృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు వచ్చే రైతులు, ప్రజలు, విద్యార్థుల పట్ల సచివాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. అలాగే ప్రతిఒక్కరూ అంకితభావంతో నిర్వర్తించాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ డా.తిప్పయ్య, హొళగుంద సింగిల్‌విండో అధ్యక్షులు హెబ్బటం విష్ణువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ నభిరసూల్, మైనార్టీ నాయకుడు మోయిన్, వందవాగిలి శేషప్ప, టీడీపీ యువ నాయకులు మోయిన్, జాకీర్, గిరి, వలి, హనుమంతు, హనుమయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


# రెండు విద్యుత్ మోటార్లు, 35 మోటర్ల కేబుల్ చోరీ

**రుద్రవరం, నవంబరు 27, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని కోటకొండ గ్రామ సమీపంలో రైతులు పంట పొలాలకు ఉపయోగించే విద్యుత్ మోటర్లు, తీగలు ఛోరీకి గురవుతున్న సంఘటన చోటుచేసుకుంది. గ్రామ సమీప పంట పొలాలకు ఉపయోగిస్తున్న రెండు విద్యుత్ మోటర్లు, 35 మోటర్ల కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు రాత్రి సమయాల్లో దొంగతనంగా కత్తిరించుకొని వెళ్తున్నారని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ మోటర్లకు అమర్చిన తీగలను చాకచక్యంగా విద్యుత్ వున్న సమయంలోనే తీగలను కత్తిరించుకొని వెళ్తున్నారని గ్రామరైతులు వాపోతున్నారు. ఒకరైతుకు వేలాది రూపాయలు నష్టపోవాల్సి వస్తోందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కేబుల్ తీగలను దొంగతనం చేస్తున్న వారిని పట్టుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# మహానందిలో ఇంటెలిజెన్సీ డిఎస్పీ పూజలు



**మహానంది, నవంబరు 27, ప్రభాతవార్తః**

మహానంది పుణ్యక్షేత్రంలో ఇంటెలిజెన్సీ డిఎస్పీ వెంకటేశ్వర్లు దంపతులు పూజలు నిర్వహించారు. గురువారం స్వామివార్ల దర్శనార్థమై వచ్చిన వారికి ఏఈవో మధు స్వాగతం పలికారు. శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివార్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణమండపంలో వేదపండితులు నాగేశ్వరశర్మ వేదాశీర్వచనం మధ్య కండువా కప్పి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. వారి వెంట సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగ మల్లయ్యలు ఉన్నారు.

# ఎంఐజి లేఅవుట్‌లను పరిశీలించిన కర్నూలు జేసి



**బేతంచెర్ల, నవంబరు 27, ప్రభాతవార్తః**

నగర పంచాయితీ పరిధిలోని ఎంఐజి (మధ్యతరగతి ఆదాయ సమూహాల) నివాసాల కోసం ఏర్పాటు చేసిన లేఅవుట్‌ను కర్నూలు జేసీ నూరుల్ కమర్ గురువారం పరిశీలించారు. పట్టణం నుండి నంద్యాల వెళ్లె రహదారి సమీపంలో వున్న 14.5 ఎకరాల భూమిని ఆయన పరిశీలించి సంబంధిత మ్యాప్‌ను తహశీల్దార్ నామణి, నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్‌లతో కలిసి పరిశీలించారు. లేఅవుట్ వివరాలపై అరాతీశారు. అలాగే లేఅవుట్‌ను చేరుకునేందుకు రోడ్డు నిర్మాణం, ఇతర వసతుల ఏర్పాటుపై చర్చించినట్లు తెలిసింది. వారితో పాటు రెవిన్యూ సిబ్బంది, నగర పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

# మాక్ అసెంబ్లీలో హెచ్ మురవణి విద్యార్థి ప్రతిభ ..!

**: అభినందనలు తెలిపిన గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు**

**పెద్దకడబూరు నవంబర్ 27 ప్రభాతవార్త :**



మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ మురవణి లో పదవ తరగతి చదువుతున్న బి పవిత్ర అనే అమ్మాయి స్టేట్ స్టూడెంట్ అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీలలో నియోజక వర్గస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచారు ఇందులో భాగంగా కర్నూలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి మాక్ అసెంబ్లీ లో పాల్గొని ప్రతిభ చాటారు పాఠశాల ప్రధానో పాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు బి పవిత్ర ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు

# కారు, ద్విచక్రవాహనం ఢీ

**- ఇద్దరికి తీవ్రగాయాలు**


**బేతంచెర్ల, నవంబరు 27, ప్రభాతవార్తః**



పట్టణ సమీపంలోని జాతీయ రహదారిపై కనమాంజనేయస్వామి వద్ద గురువారం కారు-ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన లో సుబ్బారావు ఆతని కుమారుడు ఏకాంబరం చౌదరిలు తీవ్రగాయా లకు గురైనట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. వివరాల మేరకు బనగానపల్లె మండలం రామకృష్ణాపురంకు చెందిన సుబ్బారావు తన కుమారునితో కమాంజనేయస్వామి ఆలయ సమీపంలో ఉన్న తన పొలం పరిశీలించేందుకు వెళ్తుండగా కర్నూలు వైపు వెళ్తున్న కారు ఢీకొనడంతో తీవ్రగాయాలు గురయ్యారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

# కోలుకోలేక బాలుడు మృతి

**పెద్దకడబూరు నవంబర్ 27 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన వడ్డే నాగేష్ కుమారుడు వడ్డే ప్రవీణ్( 6 ) తీవ్ర కాలిన గాయాలతో కోలుకోలేక మృతి చెందినట్లు ఎస్సై నిరంజన్ రెడ్డి గురువారం విలేకరులకు తెలిపారు సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11న బాలుడు వడ్డే ప్రవీణ్ స్కూలుకు వెళ్లే సమయంలో ప్రమాదవశాత్తు ఇంట్లో మంటలు అంటుకొని తీవ్రంగా గాయపడ్డారని తల్లిదండ్రులు హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లారని మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించి వైద్యం చేయించినా తీవ్రంగా కాలిన గాయాలు కావడంతో కోలుకోలేక బాలుడు మృతి చెందాడని మృతుని తండ్రి వడ్డే నాగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు

# యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను తనిఖీ చేస్తున్న పోలీసులు

**కర్నూలు నవంబర్ 27 ప్రభతవార్త ప్రతినిధి :**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థిని, విద్యార్డులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.

